వనితాలోకం :

# వ్యత్యాసం

సాయంత్రం నాల్గు గంటలయింది గరల్స్ హైస్కూలునుండి విద్యార్థినులు గుంపులు గుంపులుగా వస్తున్నారు. రకరకాల రంగుల చీరలు కట్టుకొని వివిధ గమనాలతో సాగిపోతున్నారు. కొద్దిసేపట్లోనే అంతసందడీ పల్చపడిపోయింది. శారద ఎడమ చేతితో పుస్తకాలు పట్టుకొని బాహ్యప్రపంచంతో తనకేమీ సంబంధం లేనట్లు తలొంచుకొని చరచరా నడిచిపోతోంది. మెయిన్‌రోడ్డుదాటి ప్రక్కవీధిలోనికి ప్రవేశించింది. నడుస్తూ నడుస్తూ శారద చటుక్కుని ఆగిపోయింది. అంతవరకూ క్రిందిచూపులు చూస్తున్న ఆమె నయనాలు నలుమూలలా ఓసారి పరికించినై. సుమారు ఓపాతిక జతలకళ్లు తనమీదనే నిశ్చలంగా నిలిచినవని తెలియగానే ఆమె ఒళ్లు ఒక్కసారిగా జల్లుమంది. ప్రక్కనేళ్ళ కొట్టుమీదున్న మీసాలఆసామి అప్రయత్నంగా ఎగురుబడ్డ మేకవేపు చూచే పెద్దపులిలాగ చెల్లనిరూపాయలంతేసి కళ్లేసుకొని శారదవేపే చూస్తున్నాడు!

శారద ఓ రెండు నిమిషాలు అలాగే నిలబడిపోయింది. ఎందుకో ఆమె చూపులు బెదురుతున్నై. ఆమె ఎవరివేపూ నిశ్చలంగా చూడడంలేదు. గుండె దడదడ కొట్టుకుంటూంది ఆమె ఎందుకలా అక్కడ అకస్మాత్తుగా నిలబడిపోయిందో ఆమెను విచిత్రంగా చూస్తున్న అంతమందిలోనూ ఏ ఒక్కరికీ అర్థంకాలేదు. దూరాన్నుండి ఓ యిద్దరుయువకులు మస్తుగా ముస్తాబై ఆ దారినే వస్తూవస్తూ శారదను చూచి కొత్తతను క్రాపులు సర్దుకొని చూచేసరికి శారద వాళ్ళవేపు అసలు చూడకపోగా, యింకోవేపు తల తిప్పుకొనటంమూలాన ఆ యువకసింహాలకి అరికాలిమంట నెత్తికెక్కింది. ఓ నిమిషం అక్కడేనిలబడి ఆమెను పరికించిన తరువాత వాళ్ళలోఒకడు ఓపాట విసిరాడు "వరికోసమో ..." ఆ పాటబాణాలు సూటిగా వచ్చి శారదహృదయంలో నాటుకున్నాయి ఎవరో కాళ్లమీద గురిచూచికొట్టినట్లు శారద వెనక్కి తూలింది. అప్పటికామె మామూలు ప్రపంచంలోకొచ్చింది. ఛీ! ఔను! తనుచేస్తున్న దేమిటి యిక్కడ? నడిబజార్లో అర్థంలేకుండా అంతమందిమగాళ్లమధ్య నిలబడిపోవడం అందరికీలోకువే... ఎన్నయినా అంటారు, వాళ్లుమగవాళ్లు! మరితను?— శారద ముఖంమీద చిరుచెమటలు పోసినాయి. ఎందుకో ఓసారి క్రిందకుచూచిందామె. ఆ తర్వాత వెంటనే అక్కడినుండి బయలుదేరి చురుకుగా అంగలు వేసుకుంటూ యిల్లుచేరుకుంది శారద.

* * *

ఇంటికివచ్చి పుస్తకాలుఅలమార్లో పెట్టుకొని తిన్నగా అన్నగారిగదిలోనికి వెళ్ళింది శారద. సత్యం వాలుకుర్చీలోపడుకొని ఏదోపుస్తకం చదువుతున్నాడు. శారద మెల్లిగావచ్చి "అన్నయ్యా" అని నెమ్మదిగా పిలిచింది

పుస్తకంపైనుండి "ఏం" అన్నట్టు చూచాడు సత్యం.

"అన్నయ్యా! యిప్పుడు నేను స్కూలునుండివస్తూంటే......"

పండా
ఆదినారాయణమూర్తి

"ఏం శారీ ఇల్లి" ఆతురతగా ప్రశ్నించాడు సత్యం

"పడవది! చెప్డసిగ్గేసింది!" తనలో గొణుక్కుంది శారద.

ఆ గొణుగుడు అర్థంకాలేదు సత్యానికి. అతను ఆలోచించి ఏది నిశ్చయించుకోలేక చెల్లితోటి ఏదోఅనటానికి నోరు విప్పేసరికి శారదేఅంది. "కాదన్నయ్యా! నేనిప్పుడు స్కూలునుండివస్తూంటే దారిలో రూపాయికాసు కనబడింది నాకు."

"తీశావా?"

"ఉండు చెప్తున్నానుండు! రోడ్డు దుమ్ములో ఆరూపాయి మసగా కనబడింది. మొదట తీద్దాంఅనుకున్నా! కాని... ... అక్కడున్న మగాళ్ళందరూ నా వేపే చూస్తూండడంవల్ల నాకు తీయడానికి సిగ్గేసింది.... కాగు భయమేసింది! ఇలా అని ఓ అరక్షణంపూరుకొని మళ్ళీఅంది శారద "చూస్తూచూస్తూ ఆరూపాయిని వదలబుద్ధేయలా!"

"ఏం చేశావేమిటి?" ఆత్రంగా అడిగాడు సత్యం.

"తీద్దామా, వదిలేద్దామా అనే సందేహంతో పిచ్చిగా ఓ అయిదు నిమిషాలు



భర్త త్రాగుడు మరింత జోరు చేశాడు. భార్య మందలించింది. "అబ్బే! నేను ఎక్కువ త్రాగటం లేందే!" అన్నాడు భర్త.

"మరి ఆమూలాలకు అన్ని ఖాళీ సీసా లెట్లా వచ్చాయంటారు?"

"నేను తెచ్చానను కున్నావా ఏమిటి కొంపతీసి? నాచేతులతో నేను ఒక్క ఖాళీ సీసా పట్టుకు రాలేదు. తెలుసా?"

అలా నుంచుండిపోయాను. అంతట్లో కొరినపోయే యిద్దరుకుర్రాళ్లు నన్ను గూసి ఏవో కొంటెకూతలు కూశారు నాకు ఏదో అనిపించి ఆపళంగా వచ్చేశాను .." అన్నది శారద.

"అనేంటే పిచ్చిపిల్లా! నీక్కనబడ్డరూపాయి నువ్వుతీసుకుంటే అనేనాడెవడే" అంటూ రుక్మిణమ్మగారు గదిలోకొచ్చింది.

ఆవిడమాటకు సత్యం నవ్వకుండావుండ లేకపోయాడు. దానితో ఆమెకు రోషం వచ్చి "మనకుకనబడ్డడబ్బు మనంతీసుకోవడంలో తప్పేముందిరా? నువ్వనవ్వుతావు కొని నీకే ఆ రూపాయి కనబడిందనుకో! నువ్వవదిలి పెట్టావా?" అంది సత్యం వేపు తీవ్రంగాచూస్తూ.

బలంగావస్తున్న నవ్వును బలిమిని అదిమిపెట్టుకొని "అదికాదమ్మా! ఆపకి మగకితేడావుంటుందికదూ!" అన్నాడు సత్యం.

"ఏంతేడారా నీబొంద! మగాళ్లుతీసుకొంటే ఖర్మాలేదా? అదే ఆడకూతురు తీసుకొంటే కొంప మునిగిపోతుందా! బాగా సేవుంది! ఉండవే శారదా, తమ్ముడొచ్చింతరువాత వాడ్నిపంపి తెప్పిద్దాం ఆ రూపాయి......" విసురుగా అక్కడనుండి నిష్క్రమించింది రుక్మిణమ్మగారు.

ఇంతసేపూ శారద ఏమీమాట్లాడకుండా నిశ్చలంగా నిలబడివుంది. తర్వాత ఆమె సత్యంకేసిచూసి సన్నగానవ్వుతూ "అమ్మది అమాయకంగాని ఆరూపాయి తమ్ముడొచ్చే వరకు కూర్చుంటుందా! ఈలోపులో దానికి రెక్కలొచ్చి ఎవరి జేబులోనో చేరి వుంటుంది" అన్నది.

"అంతేనే చెల్లీ అంతే!" అంటూ చేతిలోని పుస్తకం బల్లమీద పెట్టాడు సత్యం.

## ★ వ్యత్యాసం ★

తర్వాత శారదకూడా ఓకుర్చీలో కూర్చుంటూ సత్యంవేపుతిరిగి "మనస్సదోలాగుందిరా అన్నయ్యా, వెధవది! ఆ రూపాయి నాకళ్లకనబడకపోయినా బాగుణ్ను!" అన్నది.

సత్యం ఏం మాట్లాడలేదు.

"సరేకాని, అన్నయ్యా! ఆరూపాయి నేను తీసుకుంటే తప్పేమయినావుందా" సత్యంకళ్లలోకి సూటిగాచూస్తూ అడిగింది శారద.

సత్యం కొద్దిగా మందహాసంచేశాడు. అతనికి చెల్లెలి అమాయకత్వం నవ్వుతెప్పించింది. అతను నెమ్మదిగా "అంగులోతప్పేముందిచెల్లీ! ఆతీసుకోనకపోవడం మీ స్త్రీలలోని బలహీనతకి నిదర్శనం!" అన్నాడు.

తర్వాత శారద ఏం జవాబు చెప్పలేదు. ఆమె దీర్ఘంగా ఆలోచిస్తూ శూన్యంలోకి చూస్తూంది. అంతట్లోకి వంటింట్లోనుండి తల్లి కేక వినబడేసరికి శారద అక్కడనుండి కదలిపోయింది.

ఆమెకేసిచూస్తూ అలా నేజేరబడ్డాడు సత్యం పడకకుర్చీలో.

* * *

సుమారు మూడు నెలలు గడిచిపోయిన తరువాత ఒకరోజుమధ్యాహ్నం శారద నడిబజార్లో వడివడిగా నడుస్తూపోతోంది మధ్యాహ్నం ఎండకి కంకరరోడ్డు కాలిపోతోంది. కాలికి జోళ్లున్నందువల్ల శారదకు కాళ్లు కాలడంలేదుగాని చమట క్రక్కుతూంది. అప్పుడే కాలేజిస్టోర్సులోకొన్న పుస్తకాలకట్ట మోయలేక మోస్తూంది. చేతులు తెగలాగుతున్నై. నడుస్తూనడుస్తూ ఏదో ఖంగుమన్న శబ్దం వినబడగానే శారద చటుక్కున ఆగిపోయింది. అరె! అంతవరకూ చేతిలోనున్న రూపాయికాసు పడిపోయిందే! అటూయిటూ రోడ్డుమీద చూచిందిశారద. కళ్లు ఆరాటంతో వెతుకుతున్నాయి కాని ఫలితం శూన్యం. ఖంగుమన్నదిక్కుగా మాసి చూసి విసుగెంచింది శారద. పుస్తకాలు కొనగా మిగిలింది ఆరూపాయిఒక్కటే! రూపాయి పడిపోయిందనిచెప్తే నాన్న ఏమంటాడు? "ఇంత వయసువచ్చిన తరువాతకూడా ఇంకా పారవేసుకోవడమేమిటే డబ్బు"అని నాన్న కోప్పడతారని ఊహించుకునే టప్పటికి శారదముఖం మేఘాచ్ఛాదితమైనట్లు నల్లబడిపోయింది. ఇంక రూపాయి దొరికేటట్లు లేదు. ఏమీ పాలుపోవడంలేదు. అప్పుడే అయిదునిమిషాలు గడిచిపోయింది. ఉండుండి ఒకసారి తలెత్తిచూసింది శారద. ఛీ! అందరూ తనవేపేచూస్తారెందుకని? .. చటుక్కున మూణ్ణెల్లక్రితం జరిగినసంఘటన జ్ఞాపకానికొచ్చింది అప్పుడంటే ఆరూపాయి తనదికాదు కాని యిప్పుడో—. శారద దీర్ఘంగా నిట్టూర్చింది. తనకు డబ్బిచ్చేటప్పుడు నాన్న "అతిజాగ్రత్తగా తీసుకువెళ్లు" అని మరీమరీ చెప్పిపంపాడు. కాని! తనుయిప్పుడు ఏం సమాధానం చెప్తుంది.... నాన్న ఏమంటాడో ముందే ఊహించుకుంది అబ్బా! తను నాటుంటపడలేదు .. ! పదినిమిషాలు గడిచిపోయినై. రూపాయి దొరికేఆశ కనబడడంలేదు. మళ్లీ మరొక్కసారి తలెత్తిచూసిందిశారద. అందరూ తనవేపేచూస్తున్నారు... ఇంకక్కడ నిలబడడంకష్టం!

ఇంతలో ఓయువకుడు ఆదారమ్మటే పోతూ శారదకు ఓ పదడుగులదూరంలో నేలమీదకువంగి ఏదోతీశాడు. శారద ఆత్యాతురతతో అదేమిటాఅని చూచింది.

అదిగో! తన రూపాయి అతనికి దొరికింది! తనకి కనబడనిరూపాయి అతనికెలా కనబడిందో...!

ఆశ్చర్యపరిపూర్ణమైన శారద ముఖంకేసి చూశాడు. అతను. శారద అతనివేపు కళ్లప్పగించి చూస్తోంది "ఆరూపాయి నాదండీ" అనబోయింది కాని ఏమాటా ఆమె పెదాలు దాటిరాలేకపోయింది! ఓక్షణం నిలబడిన తరువాత, మరుక్షణంలో అతను అక్కడ నుండి నడచిపోయాడు, రూపాయి జేబులో వేసుకుంటూ ..! ★


# విచిత్ర వ్యక్తి

**మూలం: మార్క్‌ట్వేన్**

అనువాదం:: నండూరి రామమోహనరావు

**వెల రూ. 1-8-0**

పోస్టు ఖర్చులు ప్రత్యేకం

ఆంధ్ర గ్రంథమాల, ★ మద్రాసు-1.